## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక





పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

క్విక్ టుడే

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 136 | ఆదివారం 26 జనవరి 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




## లక్ష్యం దిశగా.. పయనం

- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు
- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, జనవరి25: ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ

మిగతా 2లో

## నేటి నుంచే 4 పథకాలకు శ్రీకారం



### రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో

మిగతా 2లో

## దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్

- నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్
- మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ
- ఏడు మంది తెలుగువారికి పద్మ పురస్కారాలు
- మొత్తం 139మందికి పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం







న్యూఢిల్లీ, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. మొత్తం 139మందికి పద్మ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పద్మ పురస్కారానికి ఎంపికైన వారికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. తెలుగువారికి మొత్తం 7 పద్మ అవార్డులు దక్కాయి. ప్రఖ్యాత వైద్యుడు డి.నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్ (వైద్యం), నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ (కళలు), మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ (ప్రజావ్యవహారాలు), మిరియాల అప్పారావుకు పద్మశ్రీ(కళలు), కె.ఎల్.కృష్ణకు పద్మశ్రీ(సాహిత్యం), మాడుగుల నాగఫణిశర్మకు పద్మశ్రీ(కళలు), పంచముఖి రాఘవాచార్యకు పద్మశ్రీ(సాహిత్యం) అవార్డులు ప్రకటించారు. అవార్డులకు ఎంపికైన వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.



## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ

మిగతా 2లో

## నారపల్లిలో హైడ్రా ఉక్కుపాదం

- దివ్యానగర్‌లోని ప్రహరీగోడలను కూల్చివేసిన యంత్రాంగం
- తొలిసారిగా పట్టాభూముల్లోని లేఅవుట్‌లో హైడ్రా చర్యలు



హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి దివ్యానగర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. తొలిసారిగా హైడ్రా యంత్రాంగం పట్టాభూముల్లోని లేఅవుట్స్‌లో రహదారులకు అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలను సిబ్బంది కూల్చివేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈ నెల 12న హైడ్రా కమిషనర్ రంగనాథ్ దివ్యానగర్ లేఅవుట్స్‌ను పరిశీలించారు. అక్రమ కట్టడాల నిర్మాణంపై ఆరా తీశారు. అధికారులు సర్వే చేసి కాలనీల్లోని ఇతర రహదారులకు అడ్డుగా ఉన్న ప్రహరీ నిర్మించారని గుర్తించారు. దీంతో శనివారం ఉదయం నుంచి వాటిని కూల్చివేసేందుకు ఉపక్రమించారు. కాగా హైడ్రాకు అనుకూలంగా కాలనీవాసులు నినాదాలు చేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అయితే నల్ల మల్లారెడ్డి సిబ్బంది ఈ కూల్చివేతలను నిరసిస్తూ నినాదాలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారీ బందోబస్తు మధ్య ఈ కూల్చివేతలు చేపట్టారు. అయితే హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ గోడును వినిపించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించారని దివ్యానగర్ స్థాపకులు మీడియాతో తెలిపారు. దీనిపై కోర్టును ఆశ్రయిస్తామని, న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు.




## మోదీ ఫోటో.. పెట్టాల్సిందే

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం నిధులు
- ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



కరీంనగర్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి

మిగతా 2లో

## విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు



- పునర్నిర్మాణం దిశగా ఏపీ పరుగులు
- అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం
- దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు
- మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే
- హైదరాబాద్‌లు అలాగే అభివృద్ధి చేశా
- బీపీసీఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక
- విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు
- విజయసాయిరెడ్డి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివరణ

3




## రాజ్యసభకు విజయసాయిరెడ్డి రాజీనామా

- ఆమోదించిన చైర్మన్ జగదీప్ ధన్కడ్
- వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి
- తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి

3

## చీనాబ్ వంతెనపై వందేభారత్

### విజయవంతమైన ట్రయల్‌రన్స్



న్యూఢిల్లీ, జనవరి 25: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్

మిగతా 2లో

## కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

- పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా?
- టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా?
- పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ చైర్మన్ ఘోష్

3



## పండుగ వాతావరణంలో పథకాల ప్రారంభం

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశాలు

2

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 26 జనవరి 2025

quicktodaynews.com



తరువాయి పేజీ..

# 4 పథకాలకు శ్రీకారం

మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండిరచింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మోదీ ఫోటో.. పెట్టాల్సిందే



బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపాదని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## చీనాబ్ వంతెనపై వందేభారత్

వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రిసియా మధ్య కొంత మేర పెండిరగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాట్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

# పండుగ వాతావరణంలో పథకాల ప్రారంభం

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశాలు



హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడిరచారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండిఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిరదని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడిరచారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

## లక్ష్యం దిశగా.. పయనం

తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్యర్ర వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్యర్ర కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలి పోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ ాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం –1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## తాగుబోతుల భర్తలను భరించలేక ఒక్కటైన ఇద్దరు మహిళలు



గోరఖ్‌పూర్, జనవరి25): భర్తలు పరమ తాగుబోతులు కావడంతో విసుగుచెందిన ఇద్దరు మహిళలు ఒక్కటయ్యారు. ఈ ఘటన యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగింది. కవిత అనే ఓ మహిళ.. గుంజా అలియాస్ బబ్లూ అనే మరో మహిళను పెళ్లాడిరది. డియోరియోలో ఉన్న చోటీ కాశీ శివాలయంలో ఆ ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ ఇద్దరు మహిళల మధ్య పరిచయం ఏర్పడిరది. అయితే భర్తలు తాగుబోతులు కావడంతో.. ఆ ఇద్దరు చాలా దగ్గరయ్యారు. తాగుబోతు భర్తల వల్ల ఇద్దరూ గృహహింసకు గురయ్యారు. ఆ బాధలు తట్టుకోలేక .. తమ మధ్య ఉన్న పరిచయాన్ని పరిణయంగా మార్చుకున్నారు. గుంజా అనే మహిళ.. పెళ్లి కుమారుడిలా మారింది. కవిత నుదిటిపై ఆమె సింధూరం పెట్టింది. దండలు మార్చుకున్నారు. గుడిలోనే ఏడు అడుగులు కూడా నడిచారు. తమ భర్తలు ఎప్పుడూ తాగి వచ్చి తమను వేధించేవారన్నారు. ఆ టెన్షన్ తట్టుకోలేక.. ప్రశాంతమైన ప్రేమ జీవితాన్ని గడపాలనుకుంటున్నట్లు ఆ మహిళలు తెలిపారు. ఓ జంటగా గోరఖ్‌పూర్‌లో జీవిస్తామన్నారు. త్వరలో ఓ ఇల్లు అద్దెకు తీసుకోనున్నారు. చాలా సాదాసీదాగా పెళ్లి జరిగినట్లు ఆలయ పూజారి ఉమా శంకర్ పాండే తెలిపారు.

## పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

### పెరుగుతున్న కేసుల సంఖ్య

ముంబై, జనవరి25: మహారాష్ట్రలోని పూణెలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింర్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింర్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింర్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 26 జనవరి 2025
quicktodaynews.com


## విమానాశ్రయ దుర్ఘటనపై
# పురంధేశ్వరి పరిశీలన
## లోపాలు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరిక



రాజమహేంద్రవరం, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): రాజమహేంద్రవరం విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ భవన నిర్మాణ పనుల్లో ఇనుప కడ్డీలు ఊడిపడిన నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి ఘటనా స్థలిని పరిశీలించారు. ఘటనపై అధికారులతో సమీక్షించారు. కూలిన సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. నిర్మాణ పనులు చేస్తున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్ ఎండీ మనో పూసప్పన్, వైఎస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్టు డీజీఎం శరవణన్‌లను.. ఘటనపై ఎంపీ నిలదీశారు. ఈ విషయంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడినట్టు చెప్పారు. ఇప్పటికే విమానయాన శాఖ అధికారులు, ఐఐటీ నిపుణుల బృందం విచారణ చేస్తోందని తెలిపారు. నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలు ఉన్నట్టు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# ఢిల్లీలో పాగాకు బీజేపీ యత్నాలు

- వరుసగా మేనిఫెస్టోలు విడుదల
- మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

న్యూఢిల్లీ, జనవరి25: ఢిల్లీలో గెలుపే లక్ష్యంగా బిజెపి హామీలు గుప్పిస్తోంది. వరుసగా మేనిఫెస్టోలను విడుదల చేస్తోంది. ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బిజెపి తాజాగా మూడో మేనిఫెస్టోను విడుదల చేసింది. వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడో మ్యానిఫెస్టోని విడుదల చేశారు. ఈ మ్యానిఫెస్టోలో బిజెపి ఢల్లీ ప్రజలకు పలు హామీలిచ్చింది. శరణార్థి కాలనీల్లోని ప్రజలకు యాజమాన్య హక్కులను కల్పించడం, దేశ రాజధానిలో 13 వేలు సీల్ చేసిన దుకాణాలను తిరిగి తెరవడం వంటి హామీలను బిజెపి ప్రకటించింది. మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ.. '17 వేలకు పైగా అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్టు మోడీజీ ప్రకటించారు. గతంలో ఈ కాలనీలకు నిర్మాణం, కొనుగోలు లేదా అమ్మకం కోసం అనుమతి లేదు. ఇప్పుడు ఈ కాలనీల్లో వారికి పూర్తి యాజమాన్య హక్కుల్ని కల్పించడం ద్వారా గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నిబంధనలు, ఢల్లీలో చట్టాల ప్రకారం ఆ కాలనీల్లో భవనాలను నిర్మించుకునే హక్కు, వాటిని అమ్ముకునే హక్కుకానీ వారికి లభిస్తుంది. ఢల్లీలో సీల్ చేసిన 13 వేల షాపుల్ని తెరిచేందుకు న్యాయపరమైన సలహాలను న్యాయవాదులతో కలిసి చర్చిస్తాము. దీని కోసం ప్రత్యేకంగా జ్యుడిషియల్ అథారిటీతో ఈ షాపులను తిరిగి ఆరునెలల్లోపు తెరుస్తాము' అని ఆయన అన్నారు. అలాగే ఢల్లీలో వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి ప్రకటించారు.

# కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి

- నివాళి అర్పించిన కేసీఆర్ తదితరులు



హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు. సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు
# ఐటీ దాడులు సహజమే

- 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు
- దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి
- కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్

హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

# రాజ్యసభకు విజయసాయిరెడ్డి రాజీనామా

- ఆమోదించిన చైర్మన్ జగదీప్ ధన్కడ్
- వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి
- తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి25: వ్యక్తిగత కారణాలతోనే వైకాపా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్‌కు విషయం తెలిపే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. తనలాంటి వారు ఎందరు బయటకు వెళ్లినా జగన్‌కు వచ్చిన నష్టం లేదన్నారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని.. దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. 'ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైకాపా 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైకాపాకు 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ది పొందుతుంది' అని విజయసాయిరెడ్డి అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. 'సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్ధాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్ధాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్.. ఇలా మూడు తరాలుగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారితో విభేదాలు లేవు.. భవిష్యత్తులోనూ రావు. 2011 ఆగస్టు 10న ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఆ కేసుల్లో అప్రూవర్‌గా మారాలని ఎంత బలవంతపెట్టినా నిరాకరించాను. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం చేయడం నాకు తెలియదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాపై కాకినాడ సీపోర్టుకు సంబంధించిన కేసు పెట్టారు. లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఈడీ విచారణకు హాజరయ్యాను. కేవీ రావుతో సన్నిహిత సంబంధాలు, వ్యాపార లావాదేవీలు లేవని చాలా స్పష్టంగా చెప్పాను. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన తన పిల్లలపై ప్రమాణం చేయాలి. కేసు పెట్టాకే కాకినాడ సీపోర్టు లావాదేవీల విషయం తెలిసింది. విక్రాంత్‌రెడ్డితో నాకున్న పరిచయం తక్కువ. నాకు ఏ వ్యాపారాలు లేవు.. నేను దేనిలోనూ భాగస్వామిని కాదు. 365 రోజులూ పార్టీ కోసమే పనిచేశా. వ్యాపార లావాదేవీలపై నాతో మా వియ్యంకుడు ఏరోజూ చర్చించలేదు. కుటుంబ వ్యవహారాలు బాగుండాలంటే ఆర్థిక, వ్యాపార లావాదేవీలు ఉండకూడదని బలంగా నమ్ముతానని అన్నారు. రాజకీయాల నుంచి తప్పుకొంటే ఇంకా బలహీనుడిని అవుతాను. అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?నన్ను ఎందుకు తప్పిస్తారు? నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు వేరు. రాజ్యసభ ఎంపీగా అటు రాష్ట్రానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేను. నాకంటే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులు రాజ్యసభకు వస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారనే కారణంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నాకు ఎవరిపైనా కోపంలేదు.. రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. ఎవరికీ భయపడే తత్వం నాది కాదు. దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటాను'అని విజయసాయిరెడ్డి అన్నారు.

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు

- పునర్నిర్మాణం దిశగా ఎపి పరుగులు
- అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం
- దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు
- మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే
- హైదరాబాద్‌లు అలాగే అభివృద్ధి చేశా
- బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక
- విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు
- విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ



అమరావతి, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనెరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపిఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు.

## కుంభమేళాకు భారీగా తరలివస్తున్న భక్తులు

### 73 దేశాలకు చెందిన దౌత్యవేత్తలు రాక



ప్రయాగరాజ్, జనవరి25: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. వైభవంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి విదేశాల నుంచి కూడా భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలోనే 73 దేశాలకు చెందిన దౌత్యవేత్తలు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నట్లు అధికారులు వెల్లడిరచారు. రష్యా, ఉక్రెయిన్ సహా అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్, కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవీయా ఇలా 73 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి రానున్నారు. ఫిబ్రవరి 1న త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శికి విదేశాంగ మంత్రిత్వశాఖ లేఖ రాసింది. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్న అనంతరం దౌత్యవేత్తలు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. అనంతరం అక్షయావత్, బడే హనుమాన్ ఆలయాన్ని సందర్శిస్తారు. కాగా.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాతో ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతోంది. జనవరి 13న మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఇటీవల ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు సృష్టించింది. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

## కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

- పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా
- టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా
- పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ చైర్మన్ ఘోష్

హైదరాబాద్, జనవరి25 (క్విక్ టుడే న్యూస్): ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు. ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ తరహా ప్రొటెక్షన్ వర్క్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. సీసీ బ్లాకులు దెబ్బతిన్న తర్వాత కన్సల్టెన్సీతో అధ్యయనం చేయించామని.. ఆ సిఫార్సులపై నీటిపారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. అన్నారం ఆనకట్టకు ఎలాంటి పగుళ్లు రాలేదని, ఒకసారి సీపేజీ సమస్య వస్తే వెంటనే గ్రౌటింగ్ చేసి అరికట్టినట్లు ఆఫ్కాన్స్ ప్రతినిధులు కమిషన్ ముందు తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
ఆదివారం 26 జనవరి 2025




## ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు

బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండిరచారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడిరచింది. హారో వూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రటకనలో పేర్కొన్నది.



## రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు - నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



## డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. ఈ సినిమాతో దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. ఆ తర్వాత యాథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. పిచ్చైక్కారన్ (తెలుగులో బిచ్చగాడు) సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమా హిట్ కావడంతో సాట్నాకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బిచ్చగాడు సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేసిన డిస్ట్రిబ్యూటర్ కార్తీతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్లకు వీరిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి పెళ్లిపై అప్పట్లో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటికే ఒప్పుకున్న సినిమాలను వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కు సిద్ధపడిరది. ఈ దంపతులకు కిరణ్ కార్తిక్ అనే బాబు ఉన్నాడు. ప్రస్తుతం సాట్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.

## ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు



స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహో జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివ



కార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## తిరుమలను దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com